ప్రజాశక్తి

Vol. 2, no. 52

(Feb. 25, 1947)

బెజవాడ, 1947

Record no. 683

Prajāśakti

Vol. 2, no. 52

(Feb. 25, 1947)

Bejavāḍa, 1947

Record no. 683

Regd. No. 4486

4 పేజీలు అణా

ప్రజాశక్తి

కమ్యూనిస్టు దిన పత్రిక

సంపుటి 2] బెజవాడ 25—2—47 మంగళవారం [సంచిక 52

హజాంగ్ గ్రామాలపై మిలిటరీ దాడులు

ఒక రైతు మరణం; గ్రామాల ధ్వంసం

(మా విలేఖరి)

మైమన్‌సింగ్, ఫిబ్రవరి 20

కలమాకాందా (సుసాంగ్) లో మిలిటరీవాళ్ళు ఒక ఇంట్లో చొరబడి ఒక యువతిని బలాత్కరించబోయారనీ, ప్రజలు అడ్డుకొనగా మిలిటరీ కాల్పులు సాగించి, గ్రామం అంతా ధ్వంసం చేశారనీ వార్త ఇప్పుడే టెలిఫోన్‌లో వచ్చింది. కాల్పులవలన రాజకుమార దాసు అనే ఒకరు మరణించారు. 90 ఇండ్లను సైనికులు నేలమట్టం చేశారు.

బాలియా డాంగాలో పోలీసు కాల్పులు

ఒకరైతు, ఆయన భార్య మరణించారు

(మా విలేఖరి)

ఠాకుర్‌గాంవ్, ఫిబ్రవరి 21

నేటి ఉదయం సాయుధ పోలీసులు బాలియా డాంగా ఠానాలోని డుమానియా గ్రామంమీద దాడిచేశారు. కాని, గ్రామంలోని అశేషజనము వారిని గ్రామంలో ప్రవేశించకుండా నిరోధించారు. అందుమీద పోలీసులు తుపాకులు కాల్చారు. ఫలితంగా ఒకరైతు, ఆయనభార్య మరణించారు. ఆ రైతు తల్లి, వృద్ధురాలికి ప్రమాదకరమైన గాయం తగిలింది.

మాతృభూమిని ముక్కలుచేయాలనే బ్రిటిష్ కుట్ర

కాంగ్రెసు మంత్రివర్గాలు ప్రజామంత్రివర్గాలుకావాలంటే

ప్రజాక్షేమం పరమలక్ష్యం కావాలి

కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కృపలానీ హెచ్చరిక

బారాహిత, ఫిబ్రవరి 21

మాంపీర్‌జిల్లా రాజకీయ మహాసభలో ఉపన్యసిస్తూ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీయుత కృపలానీ ఈ విధంగా చెప్పారు:

"కాంగ్రెసు అన్నది దేశానికి అతీతం కాదనే విషయం ప్రజలూ కాంగ్రెసువాదులూ కూడ గుర్తించాలి. కాంగ్రెస్‌గావి, కాంగ్రెస్ నాయకులుగాని, గొప్పదనం పొందారంటే అది, వారు దేశానికి చేసిన సేవవలననే పొందారు.

కాంగ్రెసు మంత్రులు ప్రజామంత్రులు కారు

"కాంగ్రెసు, దేశము ఒక టేకాదు. ఈ విషయాన్ని ప్రజలు ఒక విధంగా అర్థంచేసుకొన్నారు. కాంగ్రెసు మంత్రులు అధికారంలోకి వచ్చినా దండికరువు, బట్టకరువు తప్పదములేదని ప్రజలు నా సంచారంలో పొడుగునా చెప్తున్నారు. ఒక్కచోటా ఒక్కరూ ప్రజాప్రభుత్వం ఏర్పడినదని అనటంలేదు.

"ఈ నా సంచారంలో నేను గాంధీజీ సందేశాన్ని ప్రజలకు అందజేశాను. ఇప్పుడు అదే సందేశాన్ని ప్రజలకే గాక కాంగ్రెసువాదులకు, కాంగ్రెసు మంత్రులకు కూడ చెపుతున్నాను. కాంగ్రెసుమంత్రివర్గాలు ఇంతవరకు ప్రజామంత్రివర్గాలు కాలేదు. వేళ్ళుపాదుకుని వున్న అధికారవర్గం యొక్క వలువవిడికి కాంగ్రెసు మంత్రులు లోబడిపోయి వున్నారేగాని, ప్రజల పలుసుబడికి లోబడిలేరు. ఎందుచేత? మంత్రివర్గసభ్యులు రాష్ట్ర, కేంద్రప్రభుత్వోద్యోగులూ ఒకేఒక వర్గంలోంచి వచ్చారు. మన ఉద్యమం యొక్క లక్షణంలో అదొకటి. ఉద్యోగులు ఆందోళనకారులు ఒకే సమాజంలోంచి వచ్చారు. ఉద్యోగివర్గానికి ఒదిగివొడిగి పని చెయ్యడంలో, వొగడడంలో మంచినేర్పును చాకచక్యం కుదిరింది. వాళ్ళు అతిసులభంగా మంత్రుల అభిమానాన్ని సంపాదించగలరు. సంపాదించారు కూడా. ప్రభుత్వవిధానంలో మార్పు తీసుకురావాలంటే మంత్రివర్గాలు ఇంకమీదనైనా శ్రద్ధవహించాలి. ప్రజాక్షేమం పరమలక్ష్యంగా పని చెయ్యాలి.

ఏరుదాటి తెప్పను తగలేయకండి

"కాంగ్రెసువాదులకు నేనొక్క మాట చెప్తున్నా ప్రజలసహాయంచేతనే కాంగ్రెసు ప్రభుత్వాలు ఏర్పడగలిగాయి, కాంగ్రెసు మంత్రులు, కాంగ్రెసు నాయకులు నేటిస్థితికి రావడానికి ప్రజలు నిచ్చెనమాదిరిగా ఉపయోగపడ్డారు. ఆ నిచ్చెనను తన్నివేయకండి. మహాత్మా గాంధీ చెప్పిన నిరాడంబరత్వ, నిర్మమత్వం, ఏకాగ్రత ను అనుసరించడం వల్లనే కాంగ్రెసు వుద్యమం అంత బలవంతం కాగలిగింది. పంగతిపు కాంగ్రెసువాదులు మరవద్దు గాంధీజీ ఆదేశానుసారం మీరంతా స్వాతంత్ర్య సంపాదనాశేకంలో మిమ్మల్ని మీ కుటుంబాల్ని కూడా మరిచి పనిచేశారు. నిజంగా ప్రజలకు సేవ చేయగలిగిన ఈరోజున ఆనాటి జీవితపద్ధతులన్నీ మరిచి వ్యవహరించకండి. కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ కేవలం కాంగ్రెసు ప్రభుత్వాలు నెలకొల్పడంకోసం మాత్రమే మనం బ్రిటిష్ ప్రభుత్వాన్ని తొలగించాలనుకొనలేదు. నేడు ప్రజలు పడుతున్న ఇడుములను తొలగించాలంటే అడ్డంవస్తుంది గనుకనే బ్రిటిషు ప్రభుత్వాన్ని తొలగతొయ్యాలని మనసంకల్పం. ఇప్పుడు ఆ అడ్డం తొలగింది. కనక మనం కర్తవ్యానికి పూనుకోవాలి. ఆ కర్తవ్యనిర్వహణం పూర్తిఅయ్యేదాకా మనం గాంధీజీ చెప్పిన నిరాడంబరత్వం, నిర్మమత్వం, నిస్వార్థం విడిచిపెట్టడానికి వీలులేదు.

సాంఘిక బహిష్కారం ప్రజల ఆయుధం

"ప్రజలకు నేనొక్క మాట చెప్తాను. స్వాతంత్ర్యాన్ని ప్రజలే సాధించుకోవాలి. దానిని ఎవ్వరో తెచ్చి ఇవ్వరు. అట్టడుగు మెట్టునుంచి దేశం కదిలి రావాలి. ప్రతి మనిషీ దేశ విషయాలలో కలగచేసుకోవాలి. దేశంకోసం చేసే ప్రతిపనీ తనకోసం చేసుకొన్నట్లేనని ప్రతి మనిషీ భావించగలగాలి. లంచగొండి తనాన్నీ, మోసకారితనాన్నీ ఒక్క ప్రజలుమాత్రమే నిర్మూలించగలరు. వారి చేతులలో బ్రహ్మాండమైన సాంఘిక బహిష్కార ఆయుధం వుంది. ఆదే ఆయుధంతో వారు దొంగ బజారును కూడా నిర్మూలించగలరు".

కాంగ్రెసు సంస్థా నిర్మాణం

అఖిల రాష్ట్ర ప్రముఖుల సభ

అలహాబాదు, ఫిబ్రవరి 23

అఖిలరాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్ష కార్యదర్శులసభ నిన్న ప్రారంభమైంది. ఆచార్య కృపలానీ ప్రారంభోత్సవం జరిపారు. కాంగ్రెస్‌లో ముఠాలు బయలుదేరాయని, ఈ ముఠాలు పరస్పరం దూషణలు, ఆరోపణలు చేసుకుంటున్నారని ఇలాంటివి పోవాలని సలహా ఇచ్చారు. ఇంకా ఇలా అన్నారు.

"బ్రిటిషు సామ్రాజ్యవాదం మరణశయ్యలో వుంది. దానికిష్టమున్నా లేకున్నా చావడం తప్పదు కాని చచ్చేవాడు కూడ తగాదాలు రేపెట్టవచ్చు. బ్రిటన్ తగాదాలు పెట్టడానికి తగినంత అవకాశముంది. మన అనైక్యంవల్లనే వారికా అవకాశం చిక్కింది" కాబట్టి ఐక్యత కావాలని కోరారు.

కాంగ్రెస్ సంస్థా నిర్మాణంగూర్చి కొన్ని తీర్మానాలు సభలో ఆమోదింపబడినవి.

నిర్మాణ కార్యక్రమంగూర్చి ఒక నివేదిక తయారుచేసేందుకు ఒక ఉపసంఘాన్ని నియమించారు.

తేదీ నిర్ణయం కాలహరణకే

తమకు నచ్చిన రాజ్యాంగం దేశంపై రుద్దాలని బ్రిటన్ ఉబలాటం

అట్లీ ప్రకటనపై కామ్రేడ్ జోషీ

బొంబాయి, ఫిబ్రవరి 22

"ప్రధాని అట్లీ ప్రకటనను పొగడవలసిన అవశ్యకత లేదు. పైగా దానిని అనుమానించడానికి వలసినన్ని కారణాలున్నాయి. ఇండియాను వీడిపోవడానికి ఇచ్చిన వాగ్దానంకాదిది. వ్యవధి సంపాదించుకోడానికి సామ్రాజ్యవాదులు వేసిన పన్నాగం మాత్రమే." అంటూ అట్లీ ప్రకటనపై, అఖిల భారత కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి కామ్రేడ్ జోషీ విమర్శించారు. కామ్రేడ్ జోషీ ఇంకా ఇలా అన్నారు:

బ్రిటన్ తిరుగుబాటును ఎదుర్కొనే స్థితిలో లేదు

"రాజ్యాంగసభలో ముస్లింలీగ్ చేరనిరాకరించినందువల్ల, బ్రిటిష్‌వారి రాజ్యాంగ ప్రణాళికలో ప్రతిష్టంభన ఏర్పడింది. తాత్కాలిక ప్రభుత్వంనుండి రాజీనామా ఇస్తామని నెహ్రూ తెల్పడంవల్ల తాత్కాలిక ప్రభుత్వం కూలిపోయే పరిస్థితి ఏర్పడింది 1947 నాటి పరిస్థితులను తెలిసిన ఏ వ్యక్తి అయినా, ఈనాడు కాంగ్రెసు బ్రిటిష్ ప్రభుత్వానికి ప్రతికూలపక్షంలో ఉండదం అంటే, బ్రిటిషు ప్రభుత్వం తక్షణం భారతదేశంలో తిరుగుబాటును ఎదుర్కొనవలసి యుంటుందని గ్రహిస్తాడు. ఈనాడు బ్రిటిషువారిపై ద్వేషం పేరుకుపోయివుంది. స్వాతంత్ర్యవాంఛ సర్వత్రాగాఢంగా ప్రజలలో పాతుకుపోయివుంది. దేశం తిరుగుబాటు చేసే స్థితిలో వుంది. అందుచే ఈనాడు దేశాన్ని శాంతయుతంగా నిల్పగల శక్తి కాంగ్రెసుకున్నదిగాని బ్రిటిషువారికి లేదు.

పారిశ్రామిక కేంద్రాలలో ఇదివరకు ఎన్నడూ కని విని యెరుగనంతటి బ్రహ్మాండమైన సమ్మె వెల్లువ పొంగి పొర్లుతోంది. ఒక సంస్థానం తర్వాత మరో సంస్థానంలో ప్రజా పోరాటాలు ప్రారంభమవుతున్నాయి. పారంపర్యంగా వెనుకబడివుండే రైతుకూడ ఈనాడు తనకాళ్ళపై నిలబడి తన హక్కులకోసం పోరాడుతున్నాడు. బ్రిటిష్ ప్రభుత్వ పరిపాలన ఫలితంగా ఏర్పడ్డ కష్టాలన్నీ, సమస్యలన్నిటినీ పరిష్కరించుకోవాలనే పీరంతా కోరుతున్నారు.

ప్రజా ఉద్యమాన్ని కాంగ్రెస్ ద్వారా అణచాలని బ్రిటన్ ఎత్తు

పొంగులువారుతున్న భారత ప్రజావుద్యమాన్ని భారతీయమంత్రులే ఎదుర్కొనేటట్లు చేయాలని బ్రిటిషువారు ఎంతో తాపత్రయపడుతున్నారు. ఈనూతన పరిస్థితులలో తమ పెత్తనం ఇంకా కొన్నాళ్ళు నిలబెట్టుకోవాలంటే, భారత మంత్రులను అడ్డంగాపెట్టుకొని, తెరవెనుక కుట్రలు పన్నాలని వారు నిశ్చయించుకొన్నారు.

"1948 జూన్ నాటికి అధికారం హస్తగతం చేస్తామని ఒక తేదీ నిర్ణయించడం సామ్రాజ్యవాదుల తెలివైన పన్నాగం. తాత్కాలిక ప్రభుత్వం ఇంకా ఇలాగే కొనసాగించడానికి, నాయకులలో ఆశాభావాలు భ్రమలు కల్పించడానికి ప్రపంచం ముందు తామేదో పెద్ద పవిత్రులైనట్లు ముసుగు పెట్టడానికి సామ్రాజ్యవాదులు చేసిన కుట్రయే ఇది.

"అధికారం భారతీయులపరం చేయడానికి కాదు ఈ తేదీ నిర్ణయం. నిజమైన అధికారంలోని అంశాలన్నిటిమీద బేరం సాగించడానికే ఆ తేదీ నిర్ణయించాడు. ఈ సమస్యలన్నిటిపైన తమ తుది నిర్ణయాన్ని మున్ముందు భారతీయులపైరుద్దడానికే ఇవన్నీ వీటిని అస్పష్టంగా వదలివేశాడు. అధికారం ఇచ్చేలోగా రాయబారాలు సాగించవలసిన సమస్యలంటూ పేర్కొన్నవాటిని ఒక్కొక్కటే పరిశీలించితే ఈ విషయం స్పష్టపడుతుంది.

బ్రిటిష్ కుట్రలోని అంతర్యం

(1) సివిల్ పరిపాలనలోకూడ, సమగ్రత కోసం బ్రిటిషువారి భోక్త్యం ఉండాలంటే దీని అర్థం ఐ. సి. యస్. ఐ. పి. యస్. ఆఫీసర్లను ఉంచాలి. లేదా హెండర్సన్ (భారతసహాయమంత్రి) ఇక్కడికివచ్చి కోరినట్లు వారికి విపరీతంగా నష్టపరిహారాలు చెల్లించాలి.

(2) ఇండియాకు పూర్తి 'రక్షణ' కల్గించాలి. అంటే దీని అర్థం, ఇండియాలోని సైనిక కేంద్రాలయాల్ని బ్రిటిష్‌వారి ఆధీనంలో అట్టిపెట్టడమే. గాక, సైనికోద్యోగులలో అధిక సంఖ్యాకులను బ్రిటిష్‌వారినే ఉంచడం అన్నమాట. ఈ విషయంలో సర్వసేనాని ఆకిన్‌లెక్ అన్న ఈ క్రింది మాటలు జ్ఞప్తికి తెచ్చుకోండి "సైన్యాలను భారతీయం చేయడానికి పదేండ్లు పడుతుందో ఇరవై ఏండ్లు పడుతుందో నాకు తెలియదు." అంటిప్పు ఇవాళ్ళనలనే ఇండియాను బ్రిటిష్ సైనికస్థావరంగా చేసుకోడానికి బ్రిటిష్‌వారితో సంధిచేసుకోవాలనే షరతును భవిష్యత్తుకు వదలివేశాడు.

(3) బ్రిటిషు వ్యాపార, పరిశ్రమలకు "న్యాయమైన" అవకాశం బ్రిటన్ గ్యారంటీ చేస్తుంది. బ్రిటిష్‌వారి దృష్టిలో 'న్యాయం' అంటే ఏమిటో స్టెర్లింగ్ నిల్వల విషయంలో తేలిపోయింది. స్టెర్లింగ్ నిల్వల విషయంలో రాయబారాలకు గాక, తాము చెప్పినట్లు నడుచుకోవాలని ఆజ్ఞాపించడానికి, బ్రిటిషు ప్రతినిధులు వచ్చిన మాట అందరికీ తెలిసినదే

(4) ఈనాటి బ్రిటిష్ ఇండియాను అనేక ఖండాలుగా (రాజ్యాలు)గా విభజించుతారు. వాటితో వేర్వేరుగా రాయబారాలు సాగించుతారు. ఖండఖండాలయిన భారతదేశం బ్రిటిష్ వారి ముందు బలహీనంగా ఉంటుంది. బ్రిటిష్ వారి ఒత్తిడికి కుట్రలకు అనువు అవుతుంది.

(5) సంస్థానాధీశులను 'సర్వస్వతంత్రు'లుగా ప్రకటించారు సంస్థానాధీశులు కాంగ్రెసుతోగాని, లీగుతోగాని రాయబారాలుసాగించడానికి వారికి సంపూర్ణ స్వేచ్ఛ ఉంటుంది. అంతేగాదు. మరొకప్రక్క వాళ్ళు బ్రిటన్‌తో స్వతంత్ర సంబంధాలను పెట్టుకోవచ్చు. "భవిష్యత్ భారతదేశం ఐక్యంగా ఉండవీ విభజింపబడనీ - ఏమైనా దానిలో తమ కీలుబొమ్మలయిన సంస్థానాధీశులను వారు దూర్చుతున్నారు. దేశమంతటా పాదుకొనివున్న సంస్థానాలను తమ సైనిక, ఆర్థిక రాజకీయ కేంద్రాలుగా శాశ్వతంగా ఉంచుకోడానికి బ్రిటిష్‌వారికి స్వేచ్ఛవుంది.

"ఈవిధంగా ఈ అట్లీ ప్రకటన ఇండియాను విడిచిపెట్టి పోవడానికి ఇచ్చిన వాగ్దానం కాదు. మన మాతృభూమిని తమకుడవ గ్రహాలు బాంగ ఉగాబీల్చడానికి బ్రిటిషువారు చేసిన బహిరంగ కుట్రయిది. బ్రిటిషువారి ప్రకటనలో తామెన్న ఆశించే కొర్కెలున్నాయని దేశభక్తులు ఉప్పొంగిపోరాదు. అందులో బ్రిటిషువారు చేస్తున్న చేతలనుబట్టి వాళ్ళ ఆశయాలేమిటో గ్రహించండి. అప్పుడే సరియైన నిర్ణయాలకు రాగలుగుతారు.

రాజ్యాంగసభను తమ చెప్పుచేతల్లో ఉంచుకోడానికి ఎత్తు

"రాజ్యాంగ నిర్మాణసభను, పరిమితాధికారం కలదిగాచేసి, తామనుకున్నట్లు అది పనిచేసేదిగా చేయాలని అట్లీ ప్రకటన ప్రయత్నం. కాంగ్రెసు నాయకులను బ్రిటన్ ఇలా బెదిరిస్తున్నది. ఏ మాత్రం షరతులు లేకుండా ఐకమత్యపు గ్రూపింగును ఒప్పుకొనండి లేదా భారత విభజన తప్పదు అని బెదిరిస్తున్నారు ఇక లీగు నాయకుల్నేమంటున్నారు. మీరు రాజ్యాంగసభలోకి వెళ్ళి ఆయారాష్ట్రాల వ్యవహారాలలోను ముఖ్యపాత్ర తాల్చ ది లేకపోతే మీకున్న రెండు రాష్ట్రాలతోనే మీరు తృప్తిపడవలసి వస్తుందిసుమా జాగర్త! అంటున్నాడు అట్లీ.

పరిస్థితులు తలక్రిందులు చేయడానికే కాలనిర్ణయం

"అతి విషమ పరిస్థితనుండి బయటపడేందుకు కాలనిర్ణయం, అట్లీ ప్రకటన జరిగాయి

ఇందుతో రాజకీయ సమస్యలన్నీ తలక్రిందు లయ్యాయి. తేదీని నిర్ణయించడంవల్ల తాత్కాలిక ప్రభుత్వంలో కాంగ్రెస్ సహకరించేట్టు చేసి భారతదేశం యావత్తూ తిరుగుబాటు చేసే పరిస్థితినుండి బ్రిటిష్ ప్రభుత్వం తప్పించుకున్నది. బలవంతపు గ్రూపింగునైనా ఒప్పుకొనండి లేదా భారతదేశాన్ని ముక్కలు చేయడం తప్పదు అని చెప్పడం వల్ల హిందూ-ముస్లిం విభేదాలు మరింత రెచ్చిపోతాయి. ఇప్పుడే అవి చేయి దాటిపోయాయి...ఇక కాంగ్రెసు - లీగులు రాజ్యాంగ సభలో కలిసి పాల్గొన్నా ఇవి మేరమీరిపోయే స్థితిలోకి వచ్చాయి.

చీల్చి పాలించే సూత్రానికి పరాకాష్ఠ

"ఇలాగా చీల్చి పాలించాలనే బ్రిటిష్ విధానం యిందులో పరాకాష్ఠ నందింది. దేశాన్ని బలవంతంగా చీల్చివేసేది నిజం. పైకేమో విడిచివెళ్ళిపోతామని ఒక తేదీ నిర్ణయించి దొంగకబుర్లాడుతున్నారు. ఒక కన్సర్వేటివ్ జనరల్ (వేవెల్) వెళ్ళిపోతున్నాడు. కాని మరొక కన్సర్వేటివ్ అడ్మిరల్ (మౌంటుబాటన్) వస్తున్నారు. అతిశేటైన పచ్చి సామ్రాజ్యవాది చర్చిల్ ప్రాణ్రమదుడైన అనుచరుడు జనరల్ ఇస్మే మౌంటుబాటన్‌తోపాటు వస్తున్నాడు.

(మిగతా 4వ పేజీలో)

16 నెలల్లో వచ్చేది స్వాతంత్ర్యం కాదు దేశవిభజనే

బ్రిటిష్ ప్రధాని అట్లీ ప్రకటనలోని ఆంతర్యం

ప్రజాశక్తి
1947 ఫిబ్రవరి 25 : మంగళవారం

ఈ ఘాతుక కృత్యాలు ఆపండి!

ఇండ్లలో దౌర్జన్యంగా చొరబడి చేరిపోయిన వస్తువుల్లా వస్తువులుపోవడం, శీలవతుల మానభంగం...

సంస్థానాల్లో సామ్రాజ్య కేంద్రాలు

బ్రిటిష్ పెట్టుబడిదారులకు అభయహస్తం

(మా రాజకీయ విలేఖరి)

బ్రిటిషు ప్రధాని మేజర్ అట్లీ పార్లమెంటులో భారత సమస్యపై ఒక ప్రకటన చేశారు. దానిలోని ముఖ్యాంశాలివి:

(1) 1948 జూన్‌లోగా బాధ్యతగల...

అట్లీ ప్రకటనను లోతుగా తరచిచూస్తే పై వాక్యాలన్నీ కేవలం ఎండమావుల్లో నీళ్ళను చూడటంవంటిదేనని మనకు బోధపడుతుంది. అందుకొరకు ప్రకటనలోని ఒక్కొక్క విషయాన్నే తీసికొని సాకల్యంగా పరిశీలించుదాము.

పాతపాటే

కొత్తదగా!

సంస్థానాలలో కుట్ర

ఇందువల్ల కాంగ్రెసు - లీగు రెంటినీ సంతృప్తి పరచినట్లుగా మోసపుచ్చవచ్చు. లీగు నాయకత్వం తాము కోరిన పాకిస్తాన్ రానున్నదని భాష్యం చెప్పుకోవచ్చు. లీగు దేశాన్ని విభజించాలనిపట్టుబట్టితే తాము...

బ్రిటిషు పెట్టుబడిదారులకు అట్లీ హామీ

ఇదివరకే బిర్లా - నెఫీల్డ్ కంపెనీలు, టాటా - ఇంపీరియల్ కెమికల్ కంపెనీలు లాంటివి కలిసి భారతదేశంలో అనేక జాయింటు కంపెనీలను ఏర్పరుస్తున్నాయి. బ్రిటిష్ సరుకుకే భారతదేశం (Made in India) ముద్రవేసి లాభాలు గడించటానికి కృషిచేస్తున్నాయి. ఇలాంటివి ఎక్కువ స్థాపించటే బ్రిటిష్ - భారత పెట్టుబడిదారుల మిలాఖత్‌వల్ల "ఇరువురికీ ప్రయోజన ముందని" అట్లీ ఉపాయం చెబుతున్నారు.

కూప్లండు ప్లానే!

ఇదంతా తరచిచూస్తే తేలేదేమిటి? అట్లీ...

దేశభక్తుల కర్తవ్యం

హిగ్గిమ్ బాదమ్స్‌లో 'ప్రజాశక్తి'

విభజించి పక్షపాతము చూపుట ప్రజా ప్రతినిధులకు తగదు

ప్రభుత్వప్రకటనపై ఉపాధ్యాయుల తీర్మానాలు

తాడేపల్లిగూడెం, ఫిబ్రవరి 20

ది 16-2-47 తేదీ పగలు 2 గంటలకు తాడేపల్లిగూడెం, రామారావుపేట, ఎయిడెడ్ ఎలిమెంటరీ స్కూలులో శ్రీ యన్. సన్యాసిరావుగారి అధ్యక్షతను తాడేపల్లిగూడెం తాలూకా ఎయిడెడ్ టీచర్సు యూనియన్ వర్కింగ్‌కమిటీ సమావేశమై యీక్రింది తీర్మానములను ఆమోదించడమైనది.

ఇటీవల మదరాసు ప్రభుత్వమువారు ప్రాథమికోపాధ్యాయుల జీతముల పెంపకపు...

ఉపాధ్యాయులకు ప్రావిడెంటుఫండు, అలవెన్సు బోనసులు యివ్వాలి

సేల్సు హెచ్చింపుపై అసంతృప్తి

కనీస జీతం రు 50 తగ్గకూడదు

రాజమండ్రితాలూకాలో ఉపాధ్యాయుల దుర్భరవేదన

ఆదవానిలో ఆందోళన

"ఈ చండశాసనాన్ని వెంటనే రద్దుచేసుకోవాలి"

తోటి దేశభక్తులను సామ్రాజ్యవాదులకు బలివ్వడం కాంగ్రెసు మంత్రివర్గానికి తగనిపని

కొమరోలు ఫిర్కా కాంగ్రెసు ప్రముఖులు

కొమరోలు, ఫిబ్రవరి 17

శ్రీ వి. గోపాలరెడ్డి, (జిల్లాబోర్డు మాజీ కాంగ్రెసుసభ్యుడు) వి. నాగిరెడ్డి (కొమరోలు పంచాయతీబోర్డు అధ్యక్షుడు) ఆర్డినెన్సును...

మద్రాసు ప్రభుత్వం జారీచేసిన ప్రజా కాంతిరక్షణ ఆర్డినెన్సు పౌరహక్కులపై దాడిచేస్తూ కార్మికులూ, ఇతర పీడిత వర్గాలూ తమ కనీస కోర్కెలకొరకు జరిపే పోరాటాన్ని అణచడం ప్రజామంత్రివర్గమునకు తగదనియూ, వెంటనే ఆర్డినెన్సును ఉపసంహరించుకొని, అరెస్టుచేసిన నాయకులను విడుదల చేయవలసిందిగా ప్రభు...

గ్రామ కమిటీల ఖండన

గ్రామ పంచాయితీబోర్డు ఖండన తీర్మానం

మోక్షగుండం ఆహార కమిటీ

ఆర్డినెన్సుపై అసమ్మతి

రాయదుర్గ కాంగ్రెస్ మాజీ కార్యదర్శి

తీర్మానాలు

బెజవాడలో పుస్తకాలు అమ్మినవారిని కొన్నవారిని అరెస్టు

బెజవాడ, ఫిబ్రవరి 24

బెజవాడలో యీదినము "భారత నావికుల సమ్మె" మొదలగు పుస్తకాలు యేలూరు రోడ్డు సెంటరువద్ద అమ్ముతూ రావడి రామారావుగారు పుస్తకములోని నావికుల సమ్మె వివరాలు చెపుతుంటే చుట్టూ ప్రజలుమూగి వింటున్నారు. పోలీసుయిన్‌స్పెక్టరు (కొందరు పోలీసులతో అక్కడకువచ్చి ప్రజలను చెదరగొట్టి "వాణ్ణి పట్టుకోండిరా" అని అమర్యాదగా మాట్లాడి రామారావు (సూర్యారావుపేట యువజనసంఘ సెక్రటరి) గారిని పోలీసుల చేత లాగించి అరెస్టుచేశారు. తర్వాత అమరపు లక్ష్మణరావు (సూర్యారావుపేట...

గుడివాడ తాలూకా రైతుసంఘ ప్రతినిధుల సభ

ఉండి ఫిర్కా కౌలుదార్ల మహాసభ

బెజవాడ తాలూకా రైతుసంఘ ప్రతినిధుల సమావేశం

గుంటూరుజిల్లా కౌలుదార్ల మహాసభ

నందివెలుగులో మార్చి 1 వ తేదీ శనివారం

వేదీ మార్పు

మేమొక్క అంగుళంకూడా దిగిరామని జనాబ్ జిన్నా

కరాచీ, ఫిబ్రవరి 23

జనాబ్ జిన్నా బీహారు ముస్లిము కాందిశీకు లీగదిరోరం ఇలా ఉపన్యసించారు:

"పాకిస్తాన్ వాంఛనుండి ముస్లింలీగు ఒక అంగుళంకూడ దిగిరాదు. హిందువుల నివాసదే మనం అందరి యెడల ఔదార్యంగా సద్భావాన్ని చూపాలి. మనవాంఛ న్యాయమైనది. ఇదొక్కటే పదికోట్లముస్లిము విమోచనాన్ని కల్గించగలదు. బీహారు మిగతచోట్ల ముస్లిములు అనుభవించిన బాధలను చూస్తే మనకు పాకిస్తాన్ రాజ్యం ఆవశ్యకంగాఉండాలన్న విషయం మరింత స్పష్టపరుతున్నది.

"జాతి నిర్మాణం త్యాగం మూలంగానే జరుగుతుంది. అనంతంగా త్యాగంచేసిన బీహారు ముస్లిములను చూచినేను గర్వపడు తున్నాను. వారిత్యాగం వృధాకాదు. బీహారు ముస్లిములు మన పాకిస్తాన్ లక్ష్యాన్ని మరింత సన్నిహితము తెచ్చారు. పాకిస్తాన్ సాధనకు ఇంకొన్ని త్యాగాలకైనా సిద్ధపడతామని ప్రజావుచేశారు."

"తాత్కాలిక ప్రభుత్వం తానే స్వతంత్ర ప్రభుత్వంగా ప్రకటించాలి. వయోజన వోటింగుహక్కు ప్రాతిపదికపై ఎన్నికజరిపి ప్రజాపరిషత్తును వెంటనే ఏర్పరచాలి. ఆ పరిషత్తే దేశంలో సోషలిస్టు రిపబ్లిక్కును స్థాపిస్తుంది."

అట్లీ ప్రకటనపై కామ్రేడ్ జోషీ

(1 వ పేజీ తరువాయి)

"బ్రిటిష్ ప్రభుత్వం 1948 జూనునాటికి విడిచిపెట్టి వెళ్ళిపోతామన్న వాగ్దానంకాక, ఆ తేదీలోగా తమకు నచ్చినట్లుగా భారత భవిష్యత్తును నిర్ణయించేందుకు దేశంలోని విభేదాలను మరింత రెచ్చగొట్టడానికే బ్రిటిష్ సామ్రాజ్య ప్రభుత్వం నిశ్చయించుకున్నట్లు మాత్రమే అట్లీ ప్రకటన స్పష్టపరుస్తున్నది."

సోవియటు పట్ల అమెరికా మంత్రుల ప్రవర్తన

మాలొటావ్ ఖండన

లండన్, ఫిబ్రవరి 22

సోవియటు విదేశాంగ విధానం దురాక్రమణ తత్వంతో కూడిఉందని అమెరికా విదేశాంగ సహాయకార్యదర్శి డన్ ఆకిసన్ అమెరికా అటామిక్ కమిటీ సమావేశంలో ఆరోపణ చేశాడు. ఇది సోవియటుపై నీచారోపణ అని ఖండిస్తూ సోవియటు విదేశాంగ మంత్రి మాలొటావ్ అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్షలుకు ఒక జాబు పంపాడు.

"కమిటీలఎదుటమాట్లాడేప్పుడు నిర్మొహమాటంగా మాట్లాడానికి అమెరికా ప్రభుత్వ వర్గ సభ్యులకు హక్కు ఉంది. డన్ ఆకిసన్ ఆ ధర్మాన్నే నిర్వర్తించాడు. నిర్మొహమాటంగా అన్న మాటలను నీచారోపణ అని అనడం" బాగులేదంటూ మార్షల్ సమర్థిస్తూ మాలొటావ్‌కు జవాబు పంపాడు.

"ఈ జవాబు సోవియటుకు సంతృప్తికరంగాలేదు. ఆకిసన్ మాటలపై సోవియటు తన అభిప్రాయాన్ని మార్చుకోడంలేదు" అని మాలటోవ్, మార్షల్ జాబుకొక జవాబు పంపాడు.

బ్రిటన్ ఫ్రెంచు అవసరాలను గుర్తించడంలేదు

మారిస్ థోరే ఖండన

పారిస్, ఫిబ్రవరి 23

ఫ్రెంచి కమ్యూనిస్టుపార్టీ నాయకుడూ, ఉపప్రధానీ అయిన మారిస్‌థోరే లిలాన్ నగరంలో ఈవేళ ఉపన్యసిస్తూ ఇలా అన్నాడు.

"జర్మన్ దురాక్రమణ తత్వానికి వెన్నెముకగా ఉండిన రూర్ రాష్ట్రాన్ని అంతర్జాతీయ కంట్రోలు క్రింద ఉంచాలి. సార్ రాష్ట్రాన్ని ఫ్రాన్సు ఆర్థికవ్యవస్థలో చేర్చాలి" అని స్పష్టంగా తెలిపాడు.

ధరలను తగ్గిస్తూ ఫ్రెంచి ప్రభుత్వం చేసిన ప్రకటనను థోరే పూర్తిగా బలపరిచాడు. అదేసమయంలో ట్రేడ్‌యూనియన్లు కోరిన కనిష్ఠ వేతనాలకు కూడా ప్రభుత్వం ఒప్పుకోవాలని సూచించాడు. అన్ని పరిశ్రమల్లోను వేతనాలను నూటికి 25 చొప్పున హెచ్చించాలని ట్రేడ్‌యూనియన్‌లు కోరుతున్నాయి. ఫ్రెంచి ప్రధాని దాని కింత వరకు అంగీకరించలేదు.

రూర్ బొగ్గును గురించి మాట్లాడుతూ థోరే ఇలా అన్నాడు:

"ఫ్రెంచి కార్మికులు కష్టపడి ఎక్కువ బొగ్గును ఉత్పత్తి చేస్తున్నకొద్దీ, మిత్రరాజ్యాలు మనకు బొగ్గు దిగుమతిని తగ్గించివేస్తున్నారు. ఇది చాల విచారకరము. మనకు రూర్ బొగ్గు ఎక్కువగా కావాలి. కాని, బ్రిటిష్ అధికారులు దానిని మనకు నానాటికీ తక్కువగా పంపుతున్నారు; జర్మన్ పరిశ్రమలకు ఎక్కువగా వప్పయి చేస్తున్నారు. మన అవసరాలను కొన్ని మిత్రరాజ్యాలు గుర్తించడంలేదు.

"మన శ్రేయస్సును లెక్కచేయకుండా జర్మన్ పరిశ్రమలను పునర్నిర్మించడమే ప్రధానంగా భావించడాన్ని సహించజాలము. నాజీ నరహంతకులు చిందినరక్తం ఇంకా తడి ఆరకముందే, మనల్ని అంతా మరచిపోయి, క్షమించమంటున్నారు, నాజీ హత్యాకాండను అనుభవించని కొందరు. అఘాత్యకాండ ఎటువంటిదో అనుభవంమీద తెలుసుకున్న ఫ్రెంచి ప్రజలు ఈ నీచబోధనలను సహించరు," అని ఉద్వేగంతో పలికాడు.

జర్మనీ విషయంలో బ్రిటన్, ఫ్రాన్సులకు అభిప్రాయభేదాలు తొలంగి, ఆంగ్లో-ఫ్రెంచి ఒడంబడిక కుదరగలదని ఆశిస్తున్నానన్నాడు.

మారణహవ్యం," అని అన్నాడు.

జర్మనీ ఏకైకరాజ్యంగా ఉండకుండా వ్యవహారిపాలక రాష్ట్రాల ఫెడరేషన్‌గా ఉండాలన్న బ్రిటన్, అమెరికాల సూచనను బలపరచాడు.

బ్రిటిష్ పారిశ్రామిక పునర్నిర్మాణానికి కమ్యూనిస్టు కార్యక్రమం

లండన్, ఫిబ్రవరి 22

బ్రిటిష్ కమ్యూనిస్టుపార్టీ మహాసభ ఈవేళటి సమావేశంలో ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ హారీ పాలిట్ నూతన సంవత్సర కార్యక్రమాన్ని వివరించాడు.

ఈనాడు బ్రిటన్‌ను ఎదుర్కొంటున్న ముఖ్య సమస్య బొగ్గుసమస్య. లేబరు ప్రభుత్వం సకాలంలో తగిన చర్య తీసుకోకపోవడంవల్ల దేశంలో క్లిష్ట పరిస్థితుల నేర్పరచి ఆ విధంగా రాజకీయ స్వలాభాలను సాధించాలనే దృష్టితో పెట్టుబడిదారులు బుద్ధిపూర్వకంగా బొగ్గు ఉత్పత్తిని తగ్గించడంవల్ల దేశంలో బొగ్గు కరువు తీవ్రంగా ఏర్పడింది. ఈ బొగ్గుకరువు నెదుర్కొనడానికి గని కార్మిక సంఘ ప్రతినిధులతో 'అత్యవసర కమిటీ'లను ఏర్పరచాలనీ, బొగ్గు పరిశ్రమలో వీటికి ప్రత్యేక అధికారాలను ఇవ్వాలనీ ఈ కార్యక్రమంలో ఒక అంశం.

(1) ప్రభుత్వ పరమయిన పరిశ్రమలన్నింటిలోనూ కార్మికులకు ఎక్కువ అధికారాలుండాలి.

(2) ప్రభుత్వపరం చేయవలసిన పరిశ్రమల జాబితాలో ఇంకా మిగిలిఉన్నవాటిని త్వరగా ప్రభుత్వపరం చేయాలి. ముఖ్యంగా రవాణా పరిశ్రమను దేశరక్షణ చట్టంకింద వెంటనే రెక్విజిషన్ చేయాలి.

(3) బొగ్గు ఉత్పత్తిని అధికం చేయాలి. బొగ్గు పరిశ్రమలో ఎక్కువమంది కార్మికులు చేరేలా ట్రేడ్‌యూనియన్లు ఉద్యమం సాగించాలి

వస్తువులధరలు పెంచకుండా, కార్మికుల జీతాలను పెంచేలా ఆందోళన సాగించాలి.

(4) పరిష్కార ప్రయత్నాలన్నీ నిష్ప్రయోజనమయిన తరువాత, సాగించే సమ్మెలను పార్టీబలపరచాలి.

(5) ఇకముందు జరిగేస్థానిక ఎన్నికల్లో మునుపటికన్నా ఎక్కువమంది కమ్యూనిస్టు అభ్యర్థుల్ని నిలబెట్టాలి. వీలయిన అన్ని ప్రదేశాల్లోనూ పార్లమెంటుబై ఎలక్షన్లలో పోటీచేయాలి.

బొగ్గుపరిశ్రమను ప్రభుత్వపరం చేసిన తరువాత దానిని నిర్వహించడానికి ప్రభుత్వం 'కోల్‌బోర్డు'ను ఏర్పరిచింది. దీనిని పునర్నిర్మించి, బొగ్గుకార్మికసంఘ ప్రతినిధులకు ఎక్కువస్థానాలు ఇవ్వాలని పాలిట్ కోరాడు. కార్మిక ప్రతినిధులకు తగిన స్థానం ఇచ్చిననాడే, అభివృద్ధి నిరోధకుల కుట్రలు అంతమొందగలవనీ, దేశానికి శ్రేయస్కరంగా బొగ్గు పరిశ్రమ అభివృద్ధికాగలదనీ వివరించాడు. పరిశ్రమలను నడిపేసంస్థల్లో బాధ్యతగల స్థానాలకు నియోగించతగిన కార్మిక ప్రతినిధులెవ్వరూ ఇంతవరకు లేరని పారిశ్రామిక శాఖామంత్రి సర్ స్టాఫర్డ్‌క్రిప్సు ఇటీవల చేసిన ప్రకటనను అభివృద్ధి కాముకులందరూ ఖండించారు.

1947 వ సంవత్సరానికి తన నాలసీని వివరిస్తూ బ్రిటిష్ లేబరు ప్రభుత్వం చేసిన ప్రకటనలో కార్మికుల జీతాలను సర్వత్రా పెంచడం జరుగదనీ, పనిగంటలు తగ్గించడం కూడా ఉండదనీ తెలిపారు. దేశంలో ఉత్పత్తి పెరిగి, ప్రజల ఇబ్బందులు తొలగాలనే దృష్టితో కమ్యూనిస్టుపార్టీ నిర్ణయించిన కార్యక్రమాన్ని, ఈ ప్రభుత్వ విధానంపై తిరుగుబాటుగానూ, అధికారంకోసం లేబరుగానూ ప్రభుత్వ వర్గాలూ, సామ్రాజ్యవాద వార్తాసంస్థ రాయిటరువారూ వ్యాఖ్యానిస్తున్నారు.

ఏడాదిలోగా రాజ్యాంగ చట్టంచేయాలని నెహ్రూ

కేంద్రశాసనసభ కాంగ్రెస్ పార్టీ చర్చలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23

ఈరోజు కేంద్రశాసనసభ కాంగ్రెస్‌పార్టీ సమావేశం జరిగింది.

బ్రిటిష్ ప్రకటనపై తనభావాలను, తాత్కాలిక ప్రభుత్వంలోని మిగత కాంగ్రెస్ నాయకుల భావాలను పండిత నెహ్రూ సభ్యులకు తెలియపరచాడు. ఈ విషయమై కాంగ్రెస్ దృక్పథాన్ని తెలియజేసే ప్రకటనను కృపలానీ చేయవలసింది. కాని ఆయన మీరట్‌నుండి రాలేకపోవడంవల్ల నెహ్రూయే ప్రకటన చేశాడట.

శాసనసభ కార్యక్రమం త్వర త్వరగా ముగించి రాజ్యాంగసభ పనిలోకి దిగాలని 1947 డిసెంబరులోగా భారత రాజ్యాంగ చట్టాన్ని తయారుచేయాలని నెహ్రూ సభ్యులను ఒప్పించినట్లు తెలియవస్తున్నది.

'వేవెల్ పోయేదొకటే ఖాయం'

అట్లీ ప్రకటనపై కాంగ్రెస్ అధ్యక్షుడు

అలహాబాద్, ఫిబ్రవరి 22

అట్లీ ప్రకటనపై తమ భావం తెలుపమని అడిగ్గా కాంగ్రెస్ అధ్యక్షుడు కృపలానీ ఒక ప్రెస్ విలేఖరికి ఇలాతెలిపాడు:

"వర్కింగుకమిటీ సమావేశమై చర్చించే ముందు నేనేమీ చెప్పడం న్యాయంకాదు.

అట్లీ ప్రకటనలో స్పష్టంగా ఉన్నది ఒక విషయం. లార్డు వేవెల్ వెళ్ళిపోతాడు, లార్డు మౌంట్ బాటన్ వస్తాడు. ఇంతే "

అంతిమపోరాటానికి ఆయత్తులుకావాలి

మదరాసు విద్యార్థికాంగ్రెస్ తీర్మానం

మదరాసు, ఫిబ్రవరి 23

మదరాసు విద్యార్థికాంగ్రెస్ వార్షిక మహాసభలో ఈ క్రిందితీర్మానం చేశారు.

"స్వతంత్ర సోషలిస్టు రిపబ్లిక్కును స్థాపించడంకోసం, అంతిమ పోరాటానికే భారతీయ యువకులందరూ సంసిద్ధులు కావాలి.

"అట్లీ ప్రకటన సంస్థానాధిపతులు లీగును తమ్ముకొని రాజ్యాంగసభను విచ్ఛిన్నం చేయ జూస్తున్నది. పాకిస్తాన్ ఏర్పాటు కు దేశాన్ని ఇలాగేఉంచడానికి బ్రిటన్ ప్రయత్నిస్తున్నది

మలబారులో పోలీసుల దురంతాలు

65 ఏండ్ల ముసలమ్మ అరెస్టు
9 ఏండ్ల బాలునిపై హింస

(మా విలేఖరి)

కన్ననూరు, ఫిబ్రవరి 23

మలబారు పోలీసుల దురంత చర్యలను గురించి నిన్ననే ఒకటి, రెండు విషయాలు వ్రాశాము. వాటితో సమానంగా, అంత భయంకరమైనవే వార్తలు ఇప్పుడే అందినవి.

13 వ తేదీన లారీలనిండుగా మలబారు స్పెషల్ పోలీసులు చిరక్కల్ తాలూకాలోని ఒక పుణ్యక్షేత్రం 'పరాశ్శిని కడువు' అనే ప్రదేశానికి వెళ్ళారు. కొద్ది నెలల్క్రితం వారు ఇక్కడున్న సెకండరీ స్కూలులో మకాం పెట్టడం, దానిని నిరసిస్తూ విద్యార్థులు సమ్మె చేయడం జరిగింది. వెంటనే అక్కడినుండి పోలీసు క్యాంపు తీసివేశారు. మళ్ళీ ఆ ప్రదేశానికి రావడం ఇదే మొదలు.

ఇక్కడి దేవుని పేరు ముత్తప్ప. ఆయనను పూజించడానికి దూర ప్రదేశాలనుండి కూడా జనులు వచ్చారు. పోలీసులు లారీల మీదికిదిగుతూనే లాఠీలతో చేతికందినవారినల్లా బాదడం ప్రారంభించారు. స్త్రీల చేతులలో వున్న బిడ్డలను లాగి నేల పారవేశారు, పూజారుల్ని, సేవకుల్ని చితకకొట్టారు. దేవాలయం మానేజరు కున్హిరామను ఆయన కొడుకు వాసు పోలీసులను సత్కరించి విందులు చేశారు. పోలీసులు దేవాలయానికి వచ్చినవారిమీద దాడి ఎందుకు చేయవలసి వచ్చిందో ఏమీ తెలియదు.

దీనికి క్రితం రోజున (12 వ తేదీన) కరివల్లూరులో కామ్రేడ్ వి. కున్హిరామన్ సోదరి యింటిమీద మలబారు పోలీసులు దాడిచేశారు. కున్హిరామన్ సోదరి పదిరోజుల క్రితమే ప్రసవమైయున్నది. ఆ యింటిలోని సామానులు, బియ్యం, బట్టలతోసహా దగ్ధం చేసి పోయారు. పైగా కిప్పమీది పెంకులన్నీ దింపి పట్టుకుపోయారు. కట్టుకునేందుకు బట్ట, తినేందుకు తిండి, పైన కప్పుకూడా లేకుండా ఆమె 11 రోజుల పసిగుడ్డుతో దరిలో పడివేయబడింది. (ఆ గ్రామంవద్దనే చిరక్కల్ రాజా పట్టించుకుపోతున్న ధాన్యాన్ని కో-ఆపరేటివ్ సొసైటీకి అమ్మమని గ్రామస్థులు అడుగుతూండే మలబారు పోలీసులు తుపాకులు కాల్చి ఏదరినో చంపివేశారు) అక్కడినుండి కొటియారన్ నారాయణనాయరు, కె. వి. కున్హిరామన్ గార్ల యిండ్లకువెళ్ళి వారు లేకపోవడంతో పోలీసులు లొంగిపోకుంటే కొంపలు నాశనంచేసి వేస్తామని అట్టహాసం చేశారు.

శామ్యూల్ ఆరూన్ యొక్క ఏజంట్లయిన ఎస్. బి. పనిక్కర్, మంజా మమ్మద్, పోలీసులను వెంటబెట్టుకొని 60 మంది మలబారు పోలీసులు శామ్యూల్ ఆరూన్ యొక్క మిల్లు సమ్మెలో పాల్గొన్న శ్రీమతి కున్హిపురత్ చేయేయీ, చెరుమారత్ అనే స్త్రీల యిండ్లపై దాడిచేసి సోదాలు చేశారు.

9 ఏళ్ళ బాలుని హింస

17, 18 తేదీలలో కందక్కయ్‌గ్రామంలో ఇంచుమించుగా అన్ని ఇళ్ళు సోదా చేయబడినాయి. స్త్రీలను, బిడ్డలను కూడా కొట్టారు. కనసన్ కున్హిరామన్ అనే 9 ఏళ్ళ బాలుడిని మలబారు పోలీసు క్యాంపుకు తీసుకువెళ్ళి 2 రోజులపాటు చిత్రహింస చేశారు. మున్‌పామోర్ అబోకర్ అనే ముస్లింబాలుణ్ణి 11 ఏళ్ళవానిని చితకకొట్టి గాయపరచారు.

65 ఏళ్ళ ముసలమ్మ అరెస్టు

65 ఏళ్ళ ముసలమ్మ పర్యానియం కన్నోత్ కున్హక్కామన్ అనే ఆమెను అరెస్టు చేశారు. ఆమెను రెండవపట్టుకూడా తీసుకోనసియ్యలేదు. ఆమె యిద్దరుకొడుకులు ఇంటింకే అరెస్టుచేయబడ్డారు. ఆ గ్రామంలో మరి యిద్దరుగురు స్త్రీలమీద వారంట్లున్నట్లు తెలుస్తూంది. సదా తిరుగుతూ తప్పించుకొంటూన్న ఇద్దరు కామ్రేడ్సును పట్టి యివ్వలేదని పోలీసులు తేపు దాటించి ముస్లిం పడవవాన్ని తీవ్రంగా హింసించారు.

కృష్ణపిళ్ళె యింటిసోదా

కేరళ కమ్యూనిస్టుపార్టీ అధ్యక్షుడు కృష్ణపిళ్ళె యిల్లు సోదాచేయబడిన వార్త నాలుగు రోజులక్రితం పంపాను. ఇప్పుడు వివరాలు తెలిసినాయి: వాటిని చదువుతే ప్రకాశంగారి పోలీసుల మాటున అధికార్లు ఎంత విచ్చలవిడిగా వ్యవహరిస్తున్నారో తెలుస్తుంది

ఆరోజున పోలీసులు వచ్చేవేళకి కృష్ణపిళ్ళె భార్య తంకమ్మ, ఆమె సోదరి (హైస్కూలులో చదువుతూంది) భోజనం చేస్తున్నారు. పోలీసు ఇన్స్పెక్టరు గ్రామాధికారి సరాసరి వంటయింట్లోకి వచ్చిని అన్నపు గిన్నె వీధిలోకి పారవేశారు. కంచాలు లాగివేసి ఇంటిలోని సామానులన్నీ ఎత్తుకుపోయారు. రేషను బియ్యం, కంచాలు, బట్టలు, పాత్రసామాను, చేప, రాగు, చాకు, కోరం, పప్పులు, ఉప్పులు, పుస్తకాలు, పత్రికలు మొత్తం 70 రకాల వస్తువులు ఎత్తుకుపోయారు.

కృష్ణపిళ్ళె భార్య ఆ ఆస్తి అంతా తనదీ, తనతల్లిదీ, అప్పచెల్లెళ్ళదీయని అభ్యంతరం చెప్పినప్పుడు ఇన్స్పెక్టరు మండిపడ్డాడు. "నాతో పోలీసులున్నారు. నాకేంభయంలేదు" అని గర్జించాడు.

సోదా అనంతరం పోలీసులు వెళ్ళిపోయినాక అంతవరకు వీధిలో పోగుపడివున్న గ్రామస్థులంతా ఇళ్లోకి వచ్చారు. అందరూ తలొక వస్తువా తెచ్చి కృష్ణపిళ్ళె కుటుంబానికి సాయపడ్డారు.

ఇరుగుపొరుగు ముస్లిం స్త్రీలువచ్చి పోలీసు దుర్మార్గాలకు చాలావిచారం తెలిపారు.

ఈ దురంతచర్యలకు కన్ననూరు నగరం అంతా అల్లకల్లోలంగావుంది.

కాథలిక్కు నాయకుని సామ్రాజ్యవాద వైఖరి

కాథలిక్కు పార్టీ నాయకుడు మారిస్ స్కూమన్ సన్న మెట్జ్ నగరంలో మాట్లాడుతూ, "ఇండోచైనాలోని ఫ్రెంచి హైకమీషనరు మారినా ఫ్రెంచి విధానం మారదు. కాథలిక్కు పార్టీ ప్రభుత్వంలో ఉన్నంత కాలం ఇండోచైనాపట్ల ఇప్పటి విధానాన్ని

Edited, Printed & Published by Katragadda Rajagopala rao at the Prajasakti Press, Moghalrajapuram, Bezwada.

END OF ISSUE